COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 11 జూలై, 2022.

# ధర్నాలను జయప్రదం చేసిన ప్రజానీకానికి ధన్యవాదాలు

ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు (జూలై 11న) రాష్ట్రవ్యాపితంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద భోరున వర్షాలు కురుస్తున్నా లెక్కచేయకుండా ధర్నాలకు వచ్చి జయప్రదం చేసిన ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తున్నది.

రాష్ట్రవ్యాపితంగా జోరున వర్షం కురుస్తున్నప్పటికీ 25,000 మందికిపైగా ప్రజలు కలెక్టర్ ఆఫీసులకొచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవడానికి కూడా అనేక చోట్ల పోలీసులు అడ్డంకులు సృష్టించారు. ప్రశాంతంగా ధర్నా నిర్వహిస్తామని వ్రాతపూర్వకంగా పోలీసు అధికారులను అభ్యర్థించినప్పటికీ కాకినాడలో హౌస్ అరెస్టులు చేశారు. నర్సరావుపేటలో నోటీసులు ఇచ్చారు. భీమవరంలో అర్థరాత్రి అరెస్టులు చేసి తరువాత విడిచిపెట్టారు. శ్రీకాకుళం జిల్లా నందిగామలో ధర్నాకు రాకుండా అరెస్టు చేశారు. ఇలా కొన్నిచోట్ల ఆటంకాలు సృష్టించడాన్ని సిపిఐ(యం) ఖండిస్తున్నది.

ప్రజలందరి సమస్యలు తీర్చివేశామని గొప్పలు చెబుతున్న వైసిపి ప్రభుత్వం అధిక ధరలు, ఛార్జీలతో ప్రజానీకం ఎలా అవస్థలపాలవుతున్నారో పరిశీలించాలని సిపిఐ(యం) కోరుతున్నది. అర్జీల రూపంలో ప్రజలిచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి